DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం 06-03-2026

## సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి...!!

- దేవాదులు,,పాలెం ప్రాజెక్టుల పనులు ప్రగతిలోకి ,,,
- భూ సేకరణ వేగవంతం చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి,,,
- భూములుకోల్పోతు న్నరైతులకు సర్వేద్వారం పరిహారం,,,

2






- మొదటిదఫాలో 6 మంది గిరిజన బాలికలు అస్వస్థత
- రెండో దఫాలో మరో 4 మంది విద్యార్థినులు వాంతులు, విరోచనాలు
- ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రిలో చికిత్స
- ఘటనను దాచిపెట్టారనే ఆరోపణలు
- ప్రిన్సిపాల్, వార్డెన్ నిర్లక్ష్యంపై గిరిజన సంఘాల ఆగ్రహం
- ఐటిడిఏ కూతవేటు దూరంలోనే ఘటన.. తనిఖీలు ఎక్కడ?

# ఐటిడిఏ ఏం చేస్తున్నట్లు..?

## ఏటూరునాగారం ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలో ఫుడ్ పాయిజన్

2

ఏటూరునాగారం క్రైం, మార్చి 05 ,(డిడి9 వార్త);

ములుగు జిల్లా ఏటూరునాగారం లో గిరిజన బాలికలు చదువుకునే ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల హాస్టల్‌లో వరుసగా రెండు దఫాలుగా విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన జిల్లాలో కలకలం రేపింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఏటూరునాగారం లోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల కళాశాల హాస్టల్‌లో ప్రస్తుతం ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. కళాశాల నిర్వహణ బాధ్యతలు ప్రిన్సిపాల్, వార్డెన్ వద్ద ఉన్నాయి. బుధవారం ఉదయం భోజనం చేసిన అనంతరం కొంతమంది విద్యార్థినులు వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే నలుగురు బాలికలను ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు సమాచారం.

## కొండపర్తి సమీపంలో ఘోర రోడ్ ప్రమాదం..!!

### ఇసుక లారీ స్కూటి డికొన్న దుర్ఘటన

- బాపట్లకు చెందిన యువకులు మేడారం వెల్తున్నక్రమంలో...
- తాడ్వాయి ఎస్సై అద్వర్యంలో పోలీసులు సేవలు, కేసున మోదు..

9

ఇసుకలారీ స్కూల్ డికొన్నఘోరమైన రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది ప్రయణికుల కథనం ప్రకారం పస్రానుంచి స్కూటిపై ఇద్దరుయువకులు బయలుదేరి మేడారం వెల్లెందుకు వస్తున్నారు.



## సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపు



3

- గోదావరిఖనిలో ఏఐటియుసి కేంద్ర కమిటీ హెచ్చరిక
- కొత్త గనులు సింగరేణికే కేటాయించాలని డిమాండ్

# సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి.. !!

- దేవాదులు,,పాలెం ప్రాజెక్టుల పనులుప్రగతిలోకి ,,,
- భూ సేకరణ వేగవంతం చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి,,,
- భూములు కోల్పోతున్న రైతులకు సర్వేద్వారం పరిహారం,,,
- ఆదేశాలు జారి చేసిన మంత్రులు ఉత్తమ్, సీతక్క, పొంగులేటి,,,
- ములుగు జిల్లాలోరెండో పంట కుసాగునీరు అందించ డమే లక్ష్యం,, మంత్రి సీతక్క,,
- ప్రాజెక్టులనీళ్లతొ గ్రామల్లొని కుంటలు,,చెరువులు కళ,,కళ







**ఏటూరునాగారం క్రైం**
**డిడి9వార్త మార్చి05**

ములుగు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టుల ను ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పూర్తి చేస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీ ణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క, వరంగల్ జిల్లా ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. భూ సేకరణకు సంబంధించి 15 రోజుల్లో అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నష్టపరిహారం వెంటనే చెల్లించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. సచివాలయంలో ములుగు జిల్లా పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై బుధ,,గురు రెండూ రోజులు మంత్రులు సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర్ తో పాటు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, ములుగు జిల్లా ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు. ములుగు జిల్లాలో సాగునీటి పనుల పురోగతి, పెండింగ్ అంశాలు, భూ సేకరణ సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ములుగు నియోజకవర్గ పరిధిలో 1,10,632 ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని అధికారులు వివరించారు. దేవాదుల, ఎస్సారెస్పీ స్టేజ్-I, రామప్ప పాకాల లిఫ్ట్ ఇరిగేషన్, సమ్మక్క సారాలమ్మ ప్రాజెక్టు, పోట్లాపూర్ ఎత్తిపోతలు పాలేం వాగు ప్రాజెక్టు, మొండికుంట వాగు, ఫ్లడ్ బ్యాంకులు తదితర పనుల స్థితిగతులపై మంత్రులు సమీక్షించారు. ములుగు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పూర్తి చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. భూ సేకరణకు సంబంధించి పక్షం రోజుల్లో అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం వెంటనే చెల్లించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేస్తామని, అన్ని ప్రక్రియలు పూర్తైతే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

**భూములుపోయినరైతులకు పరిహారం,,,!!**

భూములు కోల్పోయే రైతులకు అమోదయోగ్యమైన మంచి ప్యాకేజీ అందించి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. స్వయంగా మంత్రులే రైతుల వద్దకు వెళ్లి భూ సేకరణ ప్రక్రియ చేపడతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం భూ సేకరణ, పరిహారం అంశాల్లో మొండిగా వ్యవహరించిందని విమర్శిస్తూ, తమ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వం అని తెలిపారు, రామప్ప - లక్నవరం ఇంటర్ లింకింగ్ పనులకు అదనపు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేసి ములుగు రైతులకు త్వరితగతిన సాగునీరు అందించాలని ఆదేశించారు. దేవాదుల ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణపై 15 రోజుల్లో మరోసారి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సమ్మక్క సారాలమ్మ ప్రాజెక్టు విషయంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందని, అక్కడ ముంపు బాధితులకు తగిన పరిహారం చెల్లించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సూచించారు

**పెండింగ్ పనులపై కాంట్రాక్టర్ల పై మంత్రులు ఆగ్రహం,,,!!**

పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల కొనసాగింపులో ఇబ్బందులు ఉంటే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు అంతెకాకుండా గతపాలకుల పాలనలొ పట్టింపులేకుండా గాలికొదులేస్తె అధుకారులు కూడా దొందు దొందె అనేవిధంగా వ్యవహరించి సంచులు సదురుకున్నారని మండిపడ్డారు అంతెకాకుండా రైతులను నట్టేటముంచారని ధ్వజమెత్తారు ఇప్పటికై కాయిలాపడ్డపనులను ప్రారంభించి పురొగతిలోకి తెవడం మీదెభాధయతని సూచించారు. ములుగు జిల్లాలో సాగునీటి రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు రైతురా జ్యమని కాంగ్రేసుప్రభుత్వం నిరూపిస్తుందని మంత్రులు సవాల్ విసిరారు బీల్లుగా మారిన పొలాలకు దేవాదులు,పాలెం ఇంకా లైన్లోకి రానిది ఉంటె లెక్కలోకి తీసుకుని ముందుకుతీసుకెల్తామన్నారు,,జిల్లాలోని గ్రామాలవారిగా చెరువులు,,కుంటల్లోకి కాలువల్లో నీటిని నింపుటకు అధికారులు యుద్దప్రాతిపధికను పనులుచేయిస్తున్నారని తెలిపారు

**ములుగుజిల్లలోరెండొపంటకు సాగునీరుఅందించడమే లక్షం,,,సీతక్క!!**

దేవాదులనీటిని ములుగుజిల్లాలొ రెండొపంటకు సాగునీటిని అందించడం లక్షమని మంత్రిసీతక్క అన్నారు అనంతరం మంత్రి సీతక్క తన ఛాంబర్‌లో ములుగు పరిధిలో కొనసాగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల వేగవంతంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు అవసరమైన దిశానిర్దేశం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ప్రతి వారం నివేదిక సమర్పించాలని ఆమె ఆదేశించారు.ఇప్పటికె ఆలస్యమైందన్నారు దేవాదులపనులపై అక్కడి నిర్వహించిన సమీక్ష తర్వాత హైద్దాబాదులొ ఇదిరెండొవిడత అన్నారు మూడొవిడతకు ఆప్రాజెక్టు పనులు ప్రారంభం కావాలన్నారు ఇంకానిర్లక్షంచేస్తె అధికారులను ఉపేక్షించెది లెదన్నారు గతంలొనె పాలకులు పదేండ్లపరిపాలనలొ తప్పుచేసి ఇప్పుడు అనుభవిస్తున్నారు కాంగ్రేసుప్రభుత్వం రైతులుప్రగతి ప్రాజెక్టుల నీటిని అందించి వారికళలను నిజంచేస్తామని తెలుపారు

**గత పాలకుల నిర్లక్ష్యంతో ములుగుజిల్లాలొనీల్లులేవు,,!!**

తలాపున గోదావరి ప్రవహిస్తున్నప్పటికీ, ఆ నీటిని వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు జిల్లాలో రెండో పంటకు సాగునీరు అందించడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు.

ప్రతి వాగులో ఏడాది పొడవునా నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట చెక్‌డ్యామ్‌లు నిర్మించి సాగు మరియు తాగునీటి అవసరాలు తీర్చాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ములుగు రైతులకు సాగునీరు అందించలేకపోతే భవిష్యత్తులో మరింత కష్టతరమవుతుందని పేర్కొంటూ, ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన సాగునీటి పనులను సమయానికి పూర్తి చేసి ములుగును సస్యశ్యామలం చేస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు.

---



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి మార్చి 05(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండల కేంద్రంలో,రామరాజుపల్లి గ్రామంలో పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరుల,దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, కొనసాగాలని కోరుకుంటూ, అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెపిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వారి వెంట బీఆర్ఎస్ పార్టీ జనగాం జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ఐ టి డి ఏ ఏం చేస్తున్నట్లు.. ?!

- ఏటూరునాగారం ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల్లో ఫుడ్ పాయిజన్,,
- మొదటిదఫా 6గురుబాలికలు రెండొదఫాలొ 4గురు,,
- ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రిలొ వైద్యం,,
- తనిఖీలు వచ్చినఅధికారికుడ తు తు మంత్రంగాచేసె,,,
- గిరిజనబాలికల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందా?
- కళాశాల ప్రిన్సిపాల్,నిర్వహన లొ నిర్లక్షం,,,
- వార్డెన్ బాద్యతాయుతమైన వ్యవహరం పై సర్వత్ర ఆగ్రహం,,

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త మార్చి05**

గిరిజన బాలికలు చదువుకునే ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల హస్టల్ లొ రెండుదఫాలుగా బాలుకలు అస్వస్థతకు గురైన సంఘటనలు జిల్లాలొ కలకలం రేపాయి విశ్వాసనీయ వర్గాల సమాచారం మేరకు ఏటూరునాగారంలోని గిరిజనబాలికలు చదువుకునె ట్రైబల్ వెలిపేర్ కళాశాల హస్టల్ నడుస్తుంది ప్రస్తుతం ఇంటర్ పరిక్షలునడుస్తున్నాయి దీనికి ప్రిన్సిపాల్ వార్డెన్ నిర్వహకులుగా ఉంటున్నారు ఉన్నట్టుండి కళాశాల విద్యార్తులు ఉదయం బొజనంచేసి వెల్లారు అనంతరం మద్యహ్నం సమయంలొ వాంతులు విరోచనాలు అయి నీరసించిపోవడం తొ 4గురిని స్తానికిసామాజిక ఆసుపత్రుకి తరలించినట్లు సమాచారం ఈ విషయం బుధవారం మద్యాహ్నం చోటుచేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది అంతటితొ ఆగకుండా మరుసటిరోజు మరొకవిషయం తెల్సింది వీల్లునలుగురె కాదని రెండురోజుల కిందట 6 గురుకి





ఇదెవిధంగా కావడంతొ బయటకు రాకుండా ఆసుపత్రిలొ అడ్మిట్ చేసితగ్గగానె తీసుకెల్లినట్లు వెలుగులోకి వచ్చిన ఆసుపత్రి వర్గాలు తెలిపారు ఇది రెండొసారని, ప్రస్తుతం బాలికల ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు అసలు ప్రిన్సిపాల్ ఏం చేస్తుంది వార్డెన్ ఏరీ?ఈరెండు ఓకరె చూస్తున్నార? అని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి ఐటిడి ఏ కు కూతవేటు దూరంలొ ఈ కాళాశాల నడుస్తుంటె ఏ నాడైనా తనీఖిచేశారా? ఈ సంఘటన జిల్లాలొ కలకలం రేపింది గురిజనపిల్లల ప్రానాలకు రక్షణలేని?జిల్లాకలెక్టర్ తక్షనమె చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘూలు డిమాండ్ చేస్తున్నాయి ములుగు నుంచి ఆర్ సి ఓ అధికారి విచారణ అంటువచ్చి తు తూ మంత్రంగా పరశీలన చేసివెల్లడం పై సర్వత్రవిమర్సలు వస్తున్నాయి,,





# సింగరేణిలో కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపు

- గోదావరిఖనిలో ఏఐటియుసి కేంద్ర కమిటీ హెచ్చరిక
- కొత్త గనులు సింగరేణికే కేటాయించాలని డిమాండ్




**పెద్దపల్లి బ్యూరో, మార్చి 05, (డీడీ9 వార్త)**
సింగరేణి సంస్థలో కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం గోదావరిఖనిలో జరిగిన ఏఐటియుసి కేంద్ర కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. నవంబర్ 2024, మార్చి 2025లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్లను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని వారు ఆరోపించారు. ముఖ్యంగా స్వంత ఇంటి పథకం, పెర్క్స్‌పై ఇన్‌కం టాక్స్ చెల్లింపుల విషయంలో సర్క్యులర్లు జారీ చేయకుండా కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం అన్యాయమని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులు సంవత్సరాలుగా మెడికల్ బోర్డు కోసం ఎదురు చూస్తున్నప్పటికీ పిలుపు ఇవ్వకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మారుపేర్ల సమస్యపై విజిలెన్స్ కేసుల కారణంగా డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వ పరిధి అని చెప్పి యాజమాన్యం బాధ్యత తప్పించుకుంటోందని విమర్శించారు. జనరల్ సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికుల నుంచి జీతాల రికవరీ చేయాలని జారీ చేసిన ఆదేశాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న కొత్త గనులను సింగరేణికి కేటాయించకుండా నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. వేలం విధానంతో సంబంధం లేకుండా కొత్త గనులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. మైనింగ్, క్లరికల్, ట్రేడ్స్‌మెన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారం లేకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి, అవసరమైతే సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి. రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లాగౌడ్, కే.వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు అక్బర్ అలీ, కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, నాయకులు బాజీ సైదా, మల్లికార్జున్, రాంగోపాల్, రమేశ్, తిరుపతి, మల్లేష్, జీగురు రవిందర్, ఎం.ఆర్.సి రెడ్డి, రంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీపీసీ లో 55వ జాతీయ భద్రతా దినోత్సవం

- "ఎనర్జీ ఎడ్యుకేటెడ్ అండ్ ఎంపవర్ పీపుల్ టు ఎన్హాన్స్ సేఫ్టీ" థీమ్‌తో సేఫ్టీ ఫ్లాగ్ ఆవిష్కరణ
- జీరో ఇన్సిడెంట్ లక్ష్యంగా ముందుకు






**పెద్దపల్లి బ్యూరో, మార్చి 05 (డీడీ9 వార్త):**
తెలంగాణలోని రామగుండం ఎన్టిపిసి సంస్థలలో 55వ జాతీయ భద్రతా దినోత్సవాన్ని మార్చి 5, 2026న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, అనుబంధ సిబ్బంది, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, కార్మికులు ఉత్సాహంగా పాల్గొని, కార్యాలయ భద్రత మరియు సంక్షేమంపై సంస్థ కట్టుబాటును పునరుద్ఘాటించారు.

కార్యక్రమానికి ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత, తెలంగాణ రామగుండం జనరల్ మేనేజర్లు, సిఐఎస్ఫ్ అధికారులు, విభాగాధిపతులు, ఉద్యోగులు, కార్మికులు హాజరయ్యారు.

ఏజీఎం (సేఫ్టీ), ఆర్ అండ్ టి స్వాగత ప్రసంగం చేసి, స్టేషన్ల భద్రతా పనితీరును వివరించారు. ఎన్‌టీపీసీ కార్యకలాపాల్లో భద్రతకు ఉన్న ప్రాముఖ్యతను వివరించి, భద్రతా విధానాలు మరియు ప్రవర్తనలో నిరంతర మెరుగుదల అవసరాన్ని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత సేఫ్టీ ఫ్లాగ్‌ను ఆవిష్కరించి, సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సంవత్సరం భద్రతా దినోత్సవ థీమ్ "ఎనర్జీ ఎడ్యుకేటెడ్ అండ్ ఎంపవర్ పీపుల్ టు ఎన్హాన్స్ సేఫ్టీ", ను ప్రస్తావిస్తూ, కార్యాలయంలో సురక్షిత వాతావరణం కోసం ప్రతి ఉద్యోగి సక్రియంగా పాల్గొనాలని, అవగాహన పెంపొందించాలని, అసురక్షిత పనులను నిలిపివేయగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. జీరో ఇన్సిడెంట్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి విభాగాధిపతి భద్రతా సందేశాన్ని ప్రతి ఉద్యోగి, కార్మికుడికి చేర్చాలని కోరారు. భద్రతా సంస్కృతిని బలోపేతం చేయడంలో అన్ని విభాగాలు చూపిన కృషిని ఆయన అభినందించారు.

సేఫ్టీ ప్రమాణాన్ని తెలంగాణ జిఎం (ఓ అండ్ ఎం) ముకుల్ రాయ్ ఇంగ్లీషులో, రామగుండం జిఎం (ఓ అండ్ ఎం) మనీష్ అగర్వాల్ హిందీలో, తెలంగాణ ఏజిఎఫ్ (ఆపరేషన్) కె. లింగయ్య తెలుగులో చదివించారు.

కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా ఎన్‌టీపీసీ రామగుండం సంస్థ కార్యాలయ భద్రత మరియు ఆరోగ్య పరిరక్షణలో అత్యున్నత ప్రమాణాలను కొనసాగించాలనే తమ నిబద్ధతను మరొకసారి చాటిచెప్పాయి.

# జనగాం పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

- పీహెచ్సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**జనగామ మార్చ్5(డిడి9) వార్త**
నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని *జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు బుధవారం లింగాల ఘనపూర్ పీహెచ్ సి ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికం గా సందర్శించారు ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, ల్యాబ్, ప్రసూతి గది ని కలెక్టర్ పరిశీలించి మెడికల్ అధికారికి కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేసారు

గర్భిణీ లకు నిర్దేశిత కాలం లో చెక్ అప్ లు జరగాలని.... వారు ప్రభుత్వ ఆసుపత్రి లోనే ప్రసవం అయ్యేలా వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు





# 4వ డివిజన్‌లో సీపీఐ–కాంగ్రెస్ ఐక్యతకు నాంది

- కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజుకు సీపీఐ నాయకుల శాలువా సత్కారం

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 05 డిడి9 వార్త):**
సీపీఐ పార్టీ 4వ డివిజన్ శాఖ కార్యదర్శి మాటేటి శంకర్ ఆధ్వర్యంలో, 4వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ మద్దతు ప్రకటించారు. కార్పొరేటర్ ఎన్నికల్లో సహకరించిన సీపీఐ పార్టీ నగర సమితి సభ్యులు ఈ సందర్భంగా 4వ డివిజన్ కార్పొరేటర్ కంకణాల మౌనిక మౌనిక రాజును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మాటేటి శంకర్, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల చంద్రశేఖర్, సీపీఐ నగర సమితి సభ్యులు, శాఖ సభ్యులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పరస్పర సహకారంతో ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు.




# నేటి నుంచి పోలీస్ మీట్



**భూపాలపల్లి మార్చి 5 (డిడి 9 వార్త )**
భూపాలపల్లి జిల్లా నాలుగవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ శుక్రవారం నుంచి నిర్వహించనున్నట్టు ఎస్పీ సంకీర్త్ తెలిపారు.

జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నాలుగవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను 6 నుండి 8 వరకు నిర్వహించనున్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో సుమారు రెండు వందల మంది పోలీస్ సిబ్బంది పాల్గొననున్నారు. పోలీసుల కోసం ట్రాక్ ఈవెంట్స్‌తో పాటు క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలు పురుషులు, మహిళల విభాగాల్లో నిర్వహించబడతాయని అన్నారు. నిత్యం విధులు నిర్వహిస్తూ ఒత్తిడికి గురవుతున్న పోలీస్ సిబ్బందికి మానసిక ఉల్లాసం కలిగించడం, ఒత్తిడిని తగ్గించడం, శారీరక దృఢత్వం పెంపొందించడం ఈ క్రీడా పోటీల ప్రధాన ఉద్దేశ్యాలలో ఒకటని, అలాగే పోలీస్ సిబ్బందిలో క్రీడాస్ఫూర్తి, ఐక్యత, పరస్పర సమన్వయం పెంపొందించడమే ఈ స్పోర్ట్స్ మీట్ ముఖ్య లక్ష్యమని ఎస్పీ తెలిపారు. పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం కింద జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులను ఆహ్వానిస్తూ వారికి వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని అన్నారు. గెలిచిన జట్లకు షీల్డ్‌లతో పాటు నగదు బహుమతులు ఇవ్వబడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల యువతను భాగస్వామ్యం చేయించడం ద్వారా పోలీస్‌ప్రజల అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు.



## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయరమణ రావు

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 6:**

కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా తన ఆత్మీయ సోదరులు వేం నరేందర్ రెడ్డి ని ప్రకటించిన సందర్బంగా టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బిఫాం ప్రక్రియలో పాల్గొని అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు తన సహచర శాసనసభ్యులతో కలిసి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో పలువురు శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కౌన్సిలర్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తేదీ 05.03.2026 గురువారం ములుగు పట్టణ కేంద్రంలోని రంగారావు పల్లె చెందిన జరుపుల సమ్మయ్య గత కొద్దీ రోజులు గా అనారోగ్యం తో బాధపడుతూ ఈరోజు మరణించారు వారి కుటుంబాన్ని 4వ వార్డ్ కౌన్సిలర్ గుంటోజు పావని నిరంజన్ చారి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారావు పల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జనగాం అన్ని పాఠశాలలు పరిశుభ్రం గా ఉండాలి

- **ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పక్కాగా అమలు**
- **చిత్తశుద్ధి తో పని చేయాలి**
- **విద్య కి ప్రభుత్వం పెద్ద పీఠ**
- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ మార్చ్ 5(డిడి9) వార్త**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను క్షేత్ర స్థాయి లో పక్కాగా అమలు కావాలని *జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగం గా జిల్లా విద్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలిసిన కార్యక్రమాల పైన అసిస్టెంట్ డైరెక్టర్, MEO లతో కలెక్టర్ గురువారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫెరెన్స్ హాల్ లో రివ్యూ నిర్వహించారు ఈ సందర్బంగా *కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా లోని అన్ని ప్రభుత్వ పాఠశాల లో శానిటేషన్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు పెండింగ్ లో ఉన్న అన్ని ఫైల్ లను క్లియర్ చేయాలన్నారు ఈ ఆఫీస్ నిర్వహణ ఉండాలన్నారు టాయిలెట్, వాష్ రూమ్ పరిశుభ్రం గా పెట్టాలని,మున్సిపల్ వాళ్ళతో సమన్వయం చేసుకొని పాఠశాల ఆవరణ అంతా ఎలాంటి చెత్త చెదారం లేకుండా చూడాలన్నారు కిచెన్ గది కూడా నీట్ గా పెట్టాలని, పిచ్చి మొక్కలని తొలగించాలన్నారు తాగునీటి సరఫరా కి సంబంధించిన మైనర్ రిపేర్ లు ఉంటే చేపించుకోవాలన్నారు విద్య కి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని... విద్యార్థులు మంచి వాతావరణం లో విద్య ను అభ్యసించేలా పరిస్థితులు ఉండాలన్నారు





## గోదావరి పుష్కరాల దృష్ట్యా సమగ్ర డీపీఆర్‌కు శ్రీకారం

- **ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఘాట్‌ల నిర్మాణం, భక్తుల సౌకర్యాలపై ప్రణాళిక**
- **మేయర్ మహంకాళి స్వామి**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 05 (డీడీ9 వార్త):**

వచ్చే సంవత్సరం జూన్‌లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ఘాట్‌ల నిర్మాణం మరియు భక్తుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సమగ్ర డీపీఆర్ (డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) సిద్ధం చేయనున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

మునిసిపల్, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, కార్పొరేటర్లు, కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులతో కలిసి ఆయన గోదావరిఖని పుష్కర ఘాట్, మల్కాపూర్ శివారు, సింగరేణి ఇన్‌టేక్ వెల్, గోలివాడ, జనగామ తదితర ప్రాంతాల్లో గోదావరి నదీ తీర ప్రాంతాలను సందర్శించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, పన్నెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాల సందర్భంగా పుష్కర స్నానానికి రామగుండంకు రాష్ట్ర నలు మూలల నుంచి లక్షలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారని తెలిపారు.

ఏడాది ముందుగానే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రభుత్వానికి సమర్పించి నిధులు మంజూరు చేయించి, పుష్కరాల ప్రారంభానికి కనీసం ఆరు నెలల ముందే అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, డీఈఈలు షాభాజ్, జమీల్, చంద్రమౌళి, టీపీఎస్ నవీన్, నీటి పారుదల శాఖ డీఈ శరత్ బాబు, నాయకులు సింగరేణి శ్రీనివాస్, ఎస్కే కన్సల్టెన్సీ ప్రతినిధి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, అంతకు ముందు ఎస్కే కన్సల్టెన్సీ రూపొందించిన పుష్కర ఘాట్‌ల నిర్మాణ మ్యాప్‌ను నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ పరిశీలించారు.

## జనగాం పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథం ప్రారంభం

**జనగామ మార్చ్ 5(డిడి9) వార్త**

దేశంలో ఒక కోటి కుటుంబాలకు లబ్ది చేకూర్చడానికి, పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని *జనగాం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా*పిలుపునిచ్చారు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కల్పించడానికి ఉద్దేశించిన ప్రచార రథాన్ని కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్కో జిల్లా మేనేజర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... 3 కిలో వాట్ల పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి ఆరు సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అన్నారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా విద్యుత్ ఎస్ ఈ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అభ్యుదయ కాలనీ వద్ద బస్సులు ఆపాలని డిమాండ్..?

- **కాలనీవాసులకు ఇబ్బందిగా మారిన పస్రా చౌరస్తా ప్రయాణం**
- **సర్పంచ్, ప్రజాప్రతినిధులు స్పందించాలని ప్రజల విజ్ఞప్తి**

**గోవిందరావుపేట, మార్చి 5 (డి డి 9 వార్త)**

పస్రా గ్రామపంచాయతీ పరిధిలోని అభ్యుదయ కాలనీ వద్ద అన్ని రకాల బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. గురువారం అభ్యుదయ కాలనీ ప్రజలు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం పస్రా చౌరస్తా వద్దనే బస్సులు ఆగుతుండటంతో కాలనీవాసులు అక్కడికి వెళ్లి బస్సులు ఎక్కి దిగాల్సి వస్తోందని తెలిపారు. దీంతో ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అభ్యుదయ కాలనీలో జనాభా ఎక్కువగా ఉండటంతో కాలనీ వద్ద బస్సులు ఆగితే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామ సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులు స్పందించి అభ్యుదయ కాలనీ దగ్గర బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు. పస్రా చౌరస్తా వరకు వెళ్లి బస్సులు ఎక్కడం మా కోసం చాలా కష్టంగా మారింది. జిట్టబోయిన రమేష్, అభ్యుదయ కాలనీ



"పస్రా చౌరస్తా వరకు వెళ్లి బస్సులు ఎక్కడం మా కోసం చాలా కష్టంగా మారింది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. అభ్యుదయ కాలనీ వద్ద బస్సులు ఆగేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకుంటే మాకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది.



# ఎమ్మెల్యే రాజు ఠాగూర్ ఆదేశాల మేరకు అంతర్గాం గోదావరి నది పుష్కర ఘాట్ ను సందర్శించిన నగర మేయర్ మహంకాళి స్వామి

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 6:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గం గోదావరి నది తీరాన జరిగే అటువంటి పుష్కర ఘాటును రామగుండం శాసనసభ్యులు ఆదేశాల మేరకు నగర మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య సందర్శించడం జరిగింది . ఈ సందర్భంగా నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం జూన్ లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకొని ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు ఘాట్ ల నిర్మాణం , భక్తుల సౌకర్యార్ధం ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు సమగ్ర డి పి ఆర్ తయారు చేయనున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి వెల్లడించారు. మునిసిపల్ , నీటి పారుదల శాఖ ఇంజనీర్లు , కార్పొరేటర్లు , కన్సల్టన్సీ సంస్థ ప్రతినిధులతో కలసి ఆయన అంతర్గాం గోదావరి నది ,గోదావరి ఖని పుష్కర ఘాట్, మల్కాపూర్ శివారు , సింగరేణి ఇన్ టేక్ వెల్, జనగామ తదితర చోట్ల గోదావరి నదీ తీరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నెండు సంవత్సరాలకు ఒక సారి వచ్చే పుష్కరాల సంధర్భంగా పుష్కర స్నానానికి రామగుండం కు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిగా విచ్చేసే సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఎం ఎల్ ఎ ఆదేశించారని అన్నారు.ఈ మేరకు డి పి ఆర్ తయారు చేయడానికి ఆయా ఇంజనీర్లతో కలిసి గోదావరి నదీ తీర ప్రాంతాలను సందర్శించడం జరుగుతున్నదని అన్నారు. ఏడాది కన్నా ముందే ప్రతిపాదనలు తయారుచేసి ఎం ఎల్ ఎ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి సమర్పించి నిధులు మంజూరు చేయించి పుష్కరాల ప్రారంభానికి ఆరు నెలల ముందే అవసరమైన సౌకర్యాలన్నీ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. అనంతరం పుష్కర ఘాటుల నిర్మాణంపై ఎస్కే కన్సల్టెన్సీ రూపొందించిన మ్యాప్ను నగరపాలక సంస్థ కార్యాలయంలో పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , వివిధ గ్రామాల సర్పంచులు దార వేణి జ్యోతి పరమేష్, ఆంగోతు రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంద్రు హనుమాన్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉరిమెట్ల రాజలింగం, గజ్జల నాగరాజ్ సింగం కిరణ్ గౌడ్ మాజీ ఎంపిటిసి గౌడ సంఘం అధ్యక్షులు కోల రామ్మూర్తి గౌడ్, పూదారి సత్తయ్య గౌడ్, కంపెల్లి సంతోష్ ,గీట్ల శంకర్ రెడ్డి, గొర్రె చందు, మాజీ ఎంపీటీసీ సత్యం ,గోలివాడ శ్యామ్, నక్క రాజ్ కుమార్, కార్పొరేటర్లు ధూళికట్ట సతీష్, నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డి ఇ ఇ లు షాభాజ్ , జమీల్ , చంద్రమౌళి , టి పి ఎస్ నవీన్ , నీటి పారుదల శాఖ డి ఇ శరత్ బాబు,నాయకులు సింగరేణి శ్రీనివాస్, ఎస్ కె కన్సల్టెన్సీ ప్రతినిధి రంగారెడ్డి తదితరులు ఉన్నారు.



# జనగామ అమ్మ క్యాంటీన్



**జనగామ మార్చు 5(డిడి9) వార్త**

జనగామ*ఈరోజు జేక్సాని కాశీ విశ్వనాథం గారు మానవతా దృక్పథంతో జనగామ జిల్లా ఆస్పత్రిలో నిరుపేద కుటుంబాలకు ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజుగారు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా అమ్మ ఫౌండేషన్ చేసే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్న జాక్సానీ కాశీ విశ్వనాథం గారు సహాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారని కరోనా కష్టకాలంలో కూడా తోచనంత సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారని ప్రజలు కూడా దాతలు జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కాలం కావాలని పిలుపునిచ్చారు

ఈ సేవ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కొయ్యడ రవి, ,బింగి నరసింహులు ఎండి అఫ్రోజ్ కోయాడ నాని చిన్న , తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీదేవి పేట సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు

- **పరిసరాల పరిశుభ్రత నీటి ఎద్దడి పై ఫోకస్**
- **మరో గంగాదేవి పల్లి గా తీర్చిదిద్దుతా**
- **సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేసినట్లు గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశవతి రమేష్ దంపతులు అన్నారు. గురువారం గ్రామ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పలు తీర్మానాలను చేశారు. వేసవి సమీపించడంతో మంచినీటి ఎద్దడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ లైట్లు, గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, చెత్త, చెదారాన్ని నిరంతరం డంపింగ్ యార్డ్ కు తరలించడం, సైడ్ డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడడం, గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీల నిర్మాణంతో పాటు, ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేద ప్రజలకు జీవనోపాధి కల్పించడం లాంటి పనులను చేపట్టడం, గ్రామాన్ని సుందరీకరణ చేసి.. మరో గంగాదేవి పల్లి గ్రామంగా ముల్కలపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామసభ దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొండ తిరుపతి , వార్డు సభ్యులు కడి వెండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





# పసర గ్రామంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

- **సర్పంచ్ భూక్య సుమలత**

**గోవిందరావుపేట, మార్చి 5 (డిడి 9 వార్త)**

మండలంలోని పసర గ్రామంలో ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న దోమల సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టిందని. గ్రామ సర్పంచ్ భూక్య సుమలత తెలిపారు.

గ్రామంలో దోమల సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో గత పది రోజులుగా సమస్య పరిష్కారానికి ప్రయత్నాలు కొనసాగించినప్పటికీ, గ్రామపంచాయతీకి చెందిన పిచికారీ యంత్రం పాడైపోవడం వల్ల ఆలస్యం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం పక్క గ్రామం నుంచి పిచికారీ యంత్రాన్ని తెప్పించి గురువారం నుండి గ్రామంలో దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

త్వరలోనే గ్రామపంచాయతీ పాలకమండలి ఆమోదంతో కొత్త పిచికారీ యంత్రాన్ని కొనుగోలు చేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామమంతటా దోమల నివారణ మందు పిచికారీ నిర్వహిస్తామని సర్పంచ్ భూక్య సుమలత వెల్లడించారు.

గ్రామంలో పారిశుద్ధ్యాన్ని కాపాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామపంచాయతీ పనిచేస్తుందని, ఇందులో గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్యదర్శి మరియు గ్రామ ఉపసర్పంచ్ సంజన సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం కృషి కొనసాగుతుందని తెలిపారు.

# గత సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల చెల్లింపులపై స్పష్టత

- **మంత్రి సీతక్క ఆదేశాలతో పంచాయతీ రాజ్ శాఖ మార్గదర్శకాలు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

గత సర్పంచ్‌లు చేపట్టిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపుల విషయంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ స్పష్టతనిచ్చింది. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ శాఖ డైరెక్టర్ దివ్యా దేవరాజన్ ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం కింద 202324 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీలకు టైడ్ కాంపొనెంట్ క్రింద రూ. 245.00 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే 202425 ఆర్థిక సంవత్సరానికి బేసిక్ అన్‌టైడ్ మరియు టైడ్ గ్రాంట్స్ కింద రూ. 640.07 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు.

గత సర్పంచ్‌ల పదవీకాలం 01.02.2024తో ముగిసిన నేపథ్యంలో, 202324 సంవత్సరానికి విడుదలైన టైడ్ కాంపొనెంట్ నిధులతో చేపట్టిన తాగునీరు, పారిశుధ్య పనులకు సంబంధించిన రికార్డులు అందుబాటులో ఉన్న మేరకు మాత్రమే గత సర్పంచ్ లకు బిల్లులు చెల్లించవచ్చని స్పష్టం చేశారు.

19.02.2026న జారీ చేసిన సర్క్యులర్ జిల్లాల పంచాయతీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు గుర్తు చేశారు. 202324 టైడ్ కాంపొనెంట్ కింద విడుదలైన నిధులపై గత సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను రికార్డులు సరిచూసి చెల్లించాలని ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, గ్రామ పంచాయతీలకు అందుబాటులో ఉన్న నిధుల నుంచి మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాలు చెల్లించాలని సూచించారు. ఈ మేరకు జిల్లాల స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.





## జాతీయ తైక్వాండోలో గోల్డ్ మెడల్..

- గొంది హనుమంతును అభినందించిన ఏ.ఎస్.పి.

**ఫిబ్రవరి 5 డిడి 9 వార్త వెంకటాపు-రం.**

ములుగు జిల్లా వెంకటాపురం సెకండ్ ఓపెన్ నేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలు ఫిబ్రవరి 7,8 తేదీలలో హైదరాబాద్ మియాపూర్ లో నిర్వహించారు. ఈ పోటీలలో వెంకటాపురం ప్రాంతానికి చెందిన గొంది హనుమంత్ కమిటీ విభాగంలో అద్భుత ప్రదర్శన కనపరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఈరోజు పర్ఫెక్ట్ గ్రౌండ్లో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఏఎస్పీ అభినందించారు. ఆయన సాధించిన విజయాన్ని ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గత ఆరు సంవత్సరాలుగా వెంకటాపురం వాజేడు మండలాల్లో ఆడపిల్లలకు ఉచితంగా కరాటేలో శిక్షణ అందిస్తూ సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి సేవలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, యువత ఈ దిశగా ముందుకు రావాలని ఏఎస్పీ పేర్కొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి

**పాలకుర్తి మార్చి 05(డిడి 9 వార్త)**

తొర్రూరు మండలానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి గారి మనమరాలు వివాహ మహోత్సవానికి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు

## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ మార్చి 5 (డిడి 9 వార్త**

కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాద పూర్వకంగా కలిశారు. రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, మాజీ పిఏసీఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.







# మణుగూరులో జిల్లా కలెక్టర్ అంకిత్ సుడిగాలి పర్యటన

- **ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు..**
- **ప్రాంతీయ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..**
- **విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**
- **నాణ్యమైన భోజనం అందించడం అందరి బాధ్యత**
- **విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించము : జిల్లా కలెక్టర్ అంకిత్.**

జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం మణుగూరు మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల, గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని వార్డులు, ఔషధ నిల్వ గది, మందుల సరఫరా విధానం, ఔట్ పేషంట్ విభాగం, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల సేవాభావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, బోధన విధానం గురించి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్‌లో ఆహార తయారీ విధానాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయాన్ని ఆరా తీశారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు మరియు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారు పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఫలితాల వివరాలు తెలుసుకొని ఈ ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతతో పాటు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, వారికి నాణ్యమైన ఆహారం అందించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరి యూనిట్ ద్వారా సరఫరా అవుతున్న చిక్కీలను స్వయంగా రుచి చూసి వాటి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని కూడా రుచి చూసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధన విధానం మరియు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. చిన్నారులతో మాట్లాడి వారికి పాఠాలు ఎలా బోధిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే మంచి విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం మరియు ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు, పోషకాహారం పంపిణీ విధానం, పిల్లల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని వంటగది, స్టోర్ రూమ్, త్రాగునీటి సదుపాయం, పరిశుభ్రత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, గుడ్లు మరియు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి గుడ్ల పరిమాణాన్ని పరిశీలించారు. పిల్లలకు అందించే పోషకాహారం మెనూ ప్రకారం సమయానికి అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న ప్రీస్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆటపాటల ద్వారా బోధన విధానాన్ని కూడా పరిశీలించారు. పిల్లలకు పోషకాహారం నాణ్యంగా, పరిశుభ్రంగా అందేలా, కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, వైద్యులు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఉపాధ్యాయులు విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బి టి పి ఎస్. సి ఎస్ ఆర్ నిధులను

# నిర్వాసిత గ్రామాల అభివృద్ధికే వినియోగించాలి..

- **సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.**
- **జిల్లా కలెక్టర్ మణుగూరు పర్యటన సందర్భంగా వినతి పత్రం అందజేత.**

**మణుగూరు. మార్చి 4 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికే ఉపయోగించాలని, నిర్వాసిత గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ గారి మణుగూరు పర్యటన సందర్భంగా మణుగూరు లో కలెక్టర్ గారిని కలిసి ఈ విషయంపై మాట్లాడి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బి టి పి ఎస్ నిర్మాణం కోసం నిర్వాసిత గ్రామాల ప్రజలు భూములు ఇచ్చి, దాని నుండి వెలువడే కాలుష్యాన్ని భరిస్తూ, రోగాల బారిన పడుతూ ఇబ్బంది పడుతుంటే, నిర్వాసిత గ్రామాల అభివృద్ధి కోసం ఉపయోగించవలసిన బిటిపిఎస్, సిఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించకుండా, బయటి ప్రాంతాలకు తరలించడం వలన నిర్వాసిత గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి, బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే, మా పార్టీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే అందర్నీ కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.







# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం..

- డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడపాలి ఏ.ఎస్.పి..
- Arrive- Alive కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన..
- మద్యం సేవించి డ్రైవింగ్ చేయొద్దు. ఏ.స్.పి హెచ్చరిక..

**ఫిబ్రవరి 05 డిడి 9వార్త వెంకటాపురం.**

తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం గురువారం వెంకటాపురం లోని కాఫీడ్ స్కూల్ ఆవరణలో వెంకటాపురం సర్కిల్ పోలీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏటూరు నాగారం ఏఎస్పీ మనం బట్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు, కారు డ్రైవర్లు తాము నడిపే వాహనాలను అత్యంత జాగ్రత్తగా నడపాలని సూచించారు. తమపై నమ్మకం పెట్టుకొని ప్రయాణించే ప్రయాణికులను సురక్షితంగా జన్మస్థానాలకు చేరవేయడం డ్రైవర్ల బాధ్యత అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరిగి బాధితులకు వారి కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా గతంలో రోడ్డు ప్రమాదాలకు గురైనా బాధితుల సందేశాలను వినిపించారు. వారి అనుభవాలు విన్న తర్వాత రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై పాల్గొన్న వారిలో మరింత అవగాహన కలిగింది. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు మొదటి గంటను గోల్డెన్అవర్ గా పరిగణిస్తారని ఏఎస్పీ తెలిపారు. ఆ సమయంలో క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గుడ్ సమాధుని పథకం ద్వారా ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించిన వ్యక్తికి రూ.25000 నగదు ప్రోత్సాహకం అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మీడియా ప్రతినిధులకు హెల్మెట్లను పంపిణీ చేశారు, అలాగే యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు వాలీబాల్ జట్లకు క్రీడాకిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సి.ఐ ముత్యం రమేష్, వెంకటాపురం ఎస్ఐ కె. తిరుపతిరావు, ఎస్సై జె. సతీష్, పేరూరు ఎస్సై జి. కృష్ణ ప్రసాద్, పి.స్.ఐ లు జి తిరుపతిరెడ్డి, M. సాయి కృష్ణ, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, ఆటో డ్రైవర్, కారు డ్రైవర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవం గా నాగులమ్మ మహా జాతర

- భారీ సంఖ్య లో పాల్గొన్న భక్తజనం
- రాజుపేట సెంటర్ లో వనదేవత కు నాగులమ్మ కుఎదురుకొలు

**మంగపేట మార్చి05డీడీ 9 వార్త**

మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధి లో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామం లో నాగులమ్మ జాతర మూడో రోజు రోజు గురువారం రోజున పూజారులు వడ్డెలు పాలమాకు వొర్రె వొద్ద కంకవనానికి పూజలు చేసి సాయంత్రం రాజుపేట సెంటర్ నందు నాగులమ్మ అమ్మవారితో ఎదురుకోలు జరిపారు.ఎదురుకొలు చూడటానికి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదిలాబాద్ కు చెందిన ఆదివాసీ గుస్సాడి నృత్యం,తూర్పు గోదావరి జిల్లా చింతూరు గ్రామానికి చెందిన ఆదివాసీ ధింసా నృత్యం జాతరలో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. రాత్రి 12:05 నిమిషాలకు నాగులమ్మ పగిడిద్ద రాజు ల కళ్యాణ మహోత్సవం ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నారు.అనంతరం 3 గంటలకు లోక కళ్యాణార్థం బాడిశ రామకృష్ణ స్వామిజీ అగ్నిగుండంలో నడవడం జరుగనున్నది.ఆలయ ధర్మకర్త,మెనిజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ,పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా పూజారులు సోడి సత్యం,కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క,చౌళం భవాని,మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప,వడ్డెలు కోర్స శ్రీకాంత్ ,మూయబోయిన శివ,తుర్స చిన్నబ్బాయి, కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి,మడకం రాజేశ్వర్ రావు,చౌళం వెంకటేశ్వర్లు ,కొమరం మాధవ రావు,కొమరం పాపా రావు,ఇరప రామకృష్ణ,ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.









# బీసీ సంఘ నాయకురాలు శ్రీమతి బి.కవిత ను పరామర్శించిన.. ప్రజా ప్రతినిధులు

**మణుగూరు. మార్చి 4 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలో గల అశోక్ నగర్ ,రామాలయం వీధికి చెందిన మణుగూరు మండల బీసీ సంఘ నాయకురాలు శ్రీమతి బాసెట్టి కవిత గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతు ఖమ్మం పట్టణంలో గల మమత హాస్పిటల్ లో చికిత్స చేయించుకుని ఇంటి వద్ద వైద్యుల సలహా మేరకు విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి వారి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు ,ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ ఎమ్. చారీ, గుండ్ల వెంకటేశ్వర్లు, ఎండి యాకూబ్ అలీ, ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ సంఘ నాయకులు బుర్ర సోమేశ గౌడ్, పొదిళ్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




# జెడ్పీహెచ్ఎస్,పసర పూర్వ విద్యార్థుల సమావేశం

**గోవిందరావుపేట, మార్చి 5 (డిడి 9 వార్త)**

పసర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న సాధారణ సభతో పాటు నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.

నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పడిన పూర్వ విద్యార్థుల సంఘం గురువులు, పూర్వ విద్యార్థులను ఒకేచోట సమీకరించి “బడి పండుగ” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడమే కాకుండా పాఠశాల అభివృద్ధికి పలు కార్యక్రమాలను చేపట్టి ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న రెండవ కమిటీ పదవీకాలం మార్చి నెలతో ముగియనున్న నేపథ్యంలో నూతన కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న కారణంగా ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 14 మంగళవారం ఉదయం,పది గంటలకు పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రస్తుత కమిటీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల నివేదికతో పాటు ఆర్థిక కార్యకలాపాల వివరాలను సభ్యులకు తెలియజేయనున్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ చేపట్టనున్నారు. పూర్వ విద్యార్థులు, వారి వారి బ్యాచ్ ప్రతినిధులు, గురువులు మరియు గ్రామ పెద్దలు ఈ సమావేశానికి హాజరై పాఠశాల అభివృద్ధికి తమ అమూల్యమైన సూచనలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు కోరారు.



# నూతన సీసీరోడ్డుకు శంకుస్థాపన..

- **పాల్గొన్న వి.ఆర్.కె.పురం సర్పంచ్ డి.రమ్య.**
- **వాడబలిజ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్.**

**ఫిబ్రవరి 05 డిడి9 వార్త వెంకటాపు-రం.**

వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్డు తోట మల్లికార్జున్ రావు ఇంటిదగ్గర నుండి బొజ్జలక్ష్మి ఇంటి వరకు 5 లక్షల వ్యయంతో ఎన్ఆర్ఐ జిఎస్ నిధులతో సిమెంట్ రోడ్డుకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి. రమ్యతో పాటు ఉప సర్పంచ్ పూనం రాజేశ్వరి, వార్డు సభ్యులు ధర్రారవి, బద్ది ప్రశాంత్, చెరుకూరి అజయ్, వాడ బలిజ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగయ్య నాయుడు, గారాపు వెంకటేశ్వర్లు, భార్గవ్, ఆంజనేయులు, భరత్,సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఎప్పుడు? మాటలకే పరిమితమా ప్రభుత్వ హామీలు?

- **పొలాలు పొట్టకొచ్చే పెట్టుబడి సాయం అందక పాయె... రైతుల బతుకు ఆందోళనలో!**

**పాలకుర్తి మార్చి 05(డిడి 9 వార్త)**

పొలాలు పొట్టకొచ్చే పరిస్థితి నెలకొంది. ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల కొనుగోలుకు అవసరమైన నిధులు లేక రైతులు అప్పుల బారిన పడుతున్నారు ప్రభుత్వ హామీలు కాగితాలకే పరిమితమవడంతో పెట్టుబడి సాయం అందక రైతుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది సంక్రాంతి నాటికి ఇస్తామన్నారు... జనవరిలో విడుదల చేస్తామన్నారు... మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాక తప్పకుండా రైతు భరోసా అందిస్తామని ప్రకటించారు. కానీ నేటికీ రైతుల ఖాతాల్లో రూపాయి కూడా జమ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు పదివేలు కాదు, పదిహేనివేలు ఇవ్వాలని డిమాండ్ చేసిన నేతలు, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాట తప్పుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండు పంటలకే కాకుండా మూడు పంటలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటికి రెండుసార్లు రైతు భరోసా నిధులు ఎగ్గొట్టిన ప్రభుత్వం ఈ యాసంగి పంట కూడా పెట్టుబడి సాయం ఇవ్వకుండా ఆలస్యం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎరువులు, విత్తనాలు, మందులు కొనడానికి డబ్బులు లేక రైతులు అప్పుల బారిన పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే మార్కెట్‌లో ధరల మార్పులతో, పంటలకు సరైన మద్దతు ధరలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు పెట్టుబడి సాయం ఆలస్యం కావడం మరింత భారంగా మారింది. "పంటకు పెట్టుబడి సమయానికి అందకపోతే రైతు ఎలా సాగు చేయాలి? రైతుల బాధ ఎప్పుడు వినిపిస్తుంది?" ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులకు అండగా నిలవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రైతును ఆదుకోవడం మాటల్లో కాదు, చర్యల్లో చూపించాలని కోరుతున్నారు

# గాన కళాకోవిదుడు పోరిక శ్యామల్

- **గానం, నటన ఆయన ఆభరణం**
- **ఆ ఇంట్లో అందరూ కళాకారులే**
- **వృత్తి ఉపాధ్యాయుడు ప్రవృత్తి గాయకుడు**
- **ఎన్నో అవార్డులతో సత్కారాలు**
- **శ్యామల్ ను సత్కరించిన మంత్రి సీతక్క**



డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో : ములుగు జిల్లా మదనపల్లి గ్రామానికి చెందిన పోరిక శ్యామల్ నాయక్ అనే ఉపాధ్యాయుడు తన మధుర కంఠంతో వేలాది పాటలు పాడుతూ ప్రజలను చైతన్యం చేస్తున్నాడు. సినిమా పాటలు, జానపద గేయాలు పౌరాణిక పాటలతో పాటు సామాజిక పాట లతో ప్రజలు చైతన్య నింపుతున్నారు.

మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యం చేయడం, ఓటర్లను చైతన్యం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించాడు.

ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తూ వేలాదిమంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన శామల్ నాయక్ అంటే ములుగు ప్రాంతంలో తెలియని వారు ఉండరు. ఐదుగురు సంతానం కాగా అయిదుగురు గాయకులు కావడం విశేషం. మదనపల్లి గ్రామానికి చెందిన శ్యామల్ 1953 వ సంవత్సరంలో పోరిక శివరాం, మీరమ్మ దంపతులకు జన్మించాడు. మొదటి నుండి కళా రంగం అంటే అతనికి ఎంతో ఆసక్తి కావడంతో పాటలు పాడడంతో పాటు నటన చతుర్యాన్ని ప్రదర్శించేవాడు. 1970 వ సంవత్సరంలో వెంకటాపూర్ మండలంలోని గుర్రంపేట గ్రామంలో పౌరాణిక పాత్రలైన లవకుశ, శ్రీరామాంజనేయ యుద్ధం వేసి కళాకారులకు మార్గదర్శకుడయ్యాడు. ఇంట్లో ఉన్న ఐదుగురు సంతానం అందరూ గాయకులే కావడంతో కళా కుటుంబ అవార్డు వచ్చింది. జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు ఆ కుటుంబాన్ని ప్రశంసించడం జరిగింది. 1992లో ములుగులో తన పెద్ద కుమారుడు బాలాజీ పేరిట బాలాజీ కళామందిర్ నిర్మించాడు. తెలంగాణ భవిత స్వచ్ఛంద సంస్థ నెలకొల్పి ఎందరికో సేవ చేస్తున్నాడు. బెంగుళూరు యూనివర్సిటీ వారిచే కల రంగంలో డాక్టరేట్ బిరుదు అందుకున్నారు. కళా రంగంలో అతని సేవలను గుర్తించి కళాబంధు అవార్డు, వరంగల్ రోజా క్రియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ ఘంటసాల అవార్డు, రాగ రంజని సంస్థ సకల కళాకారుడు అవార్డులు అందించి అభినందించారు. హాస్టల్ వార్డెన్గా విధులు నిర్వర్తించే శ్యామల్ 1980వ సంవత్సరంలో అప్పటి మంత్రివర్యులు పోరిక జగన్ నాయక ఆశీస్సులతో ఐటిడిఏలో ఎటునాగారం ఏజెన్సీ ప్రాంతంలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయ వృత్తిలో చేరారు. 30 సంవత్సరాలు విద్యా రంగంలో సేవలు అందించి ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారు.

**శ్యామలను సత్కరించిన మంత్రి సీతక్క**

ప్రముఖ గాయకుడు నటుడు శ్యామల నాయకులు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క రామప్పలో ఇటీవల సత్కరించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గత కొన్ని ఏళ్లుగా ఆయన రామప్ప లో ప్రదర్శనలు జరుపుతారు. జరిగిన మహాశివరాత్రి పర్వదినాన రామప్పలో ఆయన జన్మదిన పురస్కరించుకుని సీతక్క శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.




# ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం..

**ఫిబ్రవరి 05 డిడి 9 వార్త వెంకటాపురం.**



వెంకటాపురం మండలం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎటునాగారం ఐటిడిఏ జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలకు ఆయన పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో 15 సంవత్సరాల లోపు బాలికలకు ఉచితంగా హెచ్.పి.వి వ్యాక్సిన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయసు గల ఆడపిల్లలకు ఈ టీకా తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ టీకా వల్ల రోగనిరోధక శక్తి పెరిగి సర్వికల్ క్యాన్సర్ కి ముందస్తు రక్షణ లభిస్తుందని వివరించారు. గ్రామాల్లో అర్హత కలిగిన బాలికలకు ఈ వ్యాక్సిన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలకు తెలియజేశారు. వేసవికాలం నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, ఉపాధి హామీ పథకం కూలీలు మరియు వలస కూలీల వద్దకు వెళ్లి ఆరోగ్యపరమైన సలహాలు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భవ్యశ్రీ ఉన్నత విద్యాభ్యాసం కోసం గైనకాలజిస్ట్ సీటు పొందిన సందర్భంగా ఆశాడే అనంతరం వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు కలిసి వారికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ క్రాంతి కుమార్, వైద్యాధికారి భాస్కర్, ఆశిక్, పిహెచ్ఎన్ ఏకమ్మ, సూపర్వైజర్ రామలక్ష్మి, హెచ్.ఈ.ఓ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగామ గ్రామ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- **సింగరేణి జి ఏం,కు కార్పొరేటర్ విన్నపం.**



**డిడి9వార్త / రామగుండం మర్చి 6:**

రామగుండం: సింగరేణి ప్రభావిత గ్రామమైన జనగామ అభివృద్ధిపై యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలని, స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఆవుల తోకల శ్యామని రమేష్ ఆధ్వర్యంలో గురువారం సింగరేణి ఆర్ జి 1 జనరల్ మేనేజర్ (జి ఏం ) కి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మరియు గ్రామ నాయకులు మాట్లాడుతూ.. సింగరేణి కంపెనీ కోసం జనగామ గ్రామ ప్రజలు తమ భూములను త్యాగం చేశారని, కానీ నేడు అభివృద్ధి విషయంలో గ్రామం ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్యతో యువత ఇబ్బందులు పడుతున్నారని, కనీస మౌలిక సదుపాయాల కల్పనలో సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించడం లేదని విమర్శించారు.

**వినతి పత్రంలోని ప్రధాన డిమాండ్లు:**

ఉపాధి: గ్రామంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. మౌలిక సదుపాయాలు: మూతపడిన ఆర్ ఓ,ప్లాంట్‌ను పునరుద్ధరించాలి. ఊర చెరువు కట్ట వెడల్పు చేసి, మెటల్ రోడ్డు నిర్మించాలి. క్రీడలు & ఆరోగ్యం: క్రీడా మైదానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలి. ప్రభుత్వ దవాఖాన ఆవరణలో మట్టి పోసి చదును చేయాలి.

ఆధ్యాత్మికం & సామాజికం: దోబీ ఘాట్ మరియు ఎల్లమ్మ దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలి. స్మశాన వాటికలో షెడ్ నిర్మాణం చేపట్టాలి.

మహిళా సంక్షేమం: మహిళా సంఘ భవనం కోసం సింగరేణి స్థలాన్ని కేటాయించాలి.

విద్యుత్: గ్రామంలో పాత సోలార్ లైట్లకు మరమ్మతులు చేసి, కొత్త లైట్లను ఏర్పాటు చేయాలి. ఈ సమస్యలపై జి ఏం ,సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలవేన రవీందర్, జనగామ మహేందర్, ఆర్ కే,నేత, ఊదరి రవీందర్, గుండెబోయిన సదన్ కుమార్, అర్క్యాటీ రాజయ్య, డాక్టర్ గంజి చక్రపాణి, సిద్ద తిరుపతి, నీలి తిరుపతి, అరెల్ల రవితేజ, జనగామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ల అనుమతి లేని టెండర్లను రద్దు చేయాలి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



తోటి కౌన్సిలర్ల అనుమతి లేని టెండర్లను రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ కు వినతి పత్రాన్ని అందించిన కౌన్సిలర్లు. ములుగు మున్సిపాలిటీ కార్యాలయంలో గత నెల ఫిబ్రవరి 26న, రూ:15 కోట్లకు కౌన్సిల్ అనుమతి లేకుండా టెండర్ కు పిలవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వెంటనే టెండర్ ను రద్దు చేయాలని, ములుగు జిల్లా కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో గురువారం జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

ములుగు మునిసిపాలిటీ లో అభివృద్ధికి వేసే టెండర్లకు కౌన్సిలర్ల నిర్ణయాలను పరిగణలోకి తీసుకోనీ టెండర్ కు పిలుస్తూ, పాత టెండర్ ను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచిన చేశారని వారన్నారు. మున్సిపల్ లో 60 కోట్ల నిధులు నిల్వ ఉన్నాయని, వాటికి టెండర్లు వివరిస్తున్నారో ఎవరు పాడుతున్నారో తెలియని అయోమయ పరిస్థితిలో ఉందన్నారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులు చేయాల్సింది ఉన్నప్పటికీ పూర్తిస్థాయి పాలకవర్గం అనుమతులు తీసుకోలేక పోవడంతో అభివృద్ధి కి ఆటంకం వాటిల్లేల మున్సిపాలిటీ పాలకవర్గం వ్యవహరిస్తుందని. వివిధ వార్డుల ప్రజలు మున్సిపాలిటీ అయిందని మురిసి పోయారు. తీర పాలకవర్గం పరిస్థితి చూస్తే ప్రజల ఆశలు నిరాశలే ఎదురయ్యేలా ఉన్నాయని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో స్వతంత్ర కౌన్సిలర్లు గండ్రకోట వాణి కుమార్, పోరిక రాజు, బిజెపి కౌన్సిలర్ కొత్త సురేందర్, బీ ఆర్ఎస్ కౌన్సిలర్లు కోయిల లక్ష్మి, బైకాని సునీత ఓదెలు, రేసోజు పద్మ వేణుగోపాలచారి, బైకాని అనూష సాగర్, గోనెల భరత్ కుమార్ లు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ సమీక్ష

**మంగపేట మార్చి 05డీడీ 9 వార్త**

రానున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో భక్తులకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను పరిశీలించేందుకు ములుగు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కేకాన్ సుధీర్ రామనాథ్ గురువారం జిల్లాలోని ప్రధాన పుష్కర స్నాన ఘాట్‌లను సందర్శించారు. మంగపేట మండలంలోని చుంచుపల్లి, పోదుమూరు ఘాట్‌లతో పాటు ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం, ముళ్లకట్ట పుష్కర ఘాట్‌లను ఎస్పీ ప్రత్యక్షంగా పరిశీలించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. స్నాన ఘాట్‌ల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, నది తీరంలో భక్తుల భద్రతా చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మరియు ఇతర శాఖల అధికారులతో సమావేశమైన ఎస్పీ, గతంలో జరిగిన జాతరల సమయంలో అమలు చేసిన ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ ఏర్పాట్లు, భక్తుల రద్దీ నియంత్రణ, నదీ తీర భద్రత వంటి అంశాలపై సమీక్షించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశమున్నందున ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, నది వద్ద భద్రతా చర్యలు, భక్తుల రద్దీ నియంత్రణ వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఎస్పీ సంబంధిత అధికారులకు సూచించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా పుష్కర స్నానాలు చేయడానికి అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నామని అధికారులు తెలిపారు.








# కొండపర్తి సమీపంలో ఘోర రోడ్ ప్రమాదం..!!

- **ఇసుక లారీ స్కూటి డికొన్న దుర్ఘటన,,,**
- **బాపట్లకు చెందిన యువకులు మేడారం వెల్తున్నక్రమంలో,,,**
- **స్కూటర్ ప్రయణిస్తుండగా అడవిలో కొండపర్తి వద్ద,,**
- **డ్రైవర్ గాయపడగాములుగు కు తరలింపు,,,**
- **తాడ్వాయి ఎస్సై అద్వర్యంలో పోలీసులు సేవలు,కేసున మోదు,,**
- **ప్రయణికుల ప్రాణాలుతీస్తున్న ఇసుకలారీలపై చర్యలేవి?,,**

**ఏటూరునాగారం క్రైం**
**డిడి 9 వార్త మార్చి 05**

ఇసుకలారీ స్కూల్ డికొన్నఘోరమైన రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది ప్రయణికుల కథనం ప్రకారం పస్రానుంచి స్కూటిపై ఇద్దరుయువకులు బయలుదేరి మేడారం వెల్లెందుకు వస్తున్నారు ఏటూరునాగారం వైపునుంచి ఇసుకలోడ్ తొ లారీవేగంగా హన్మకొండకు వెల్తుంది తాడ్వాయి మండలకేంద్రం దాటి ఇసుకలారీ వెగంగా వెల్తుంది కొండపర్తిసమీపంలోకి వెల్లగానె పస్రావైపునుంచి స్కూటి దానివెనుక మరికొన్నిచిన్నవాహనాలు ఎదురయినాయి ఇసుకలారీ స్కూల్ ఎదురెదురుగా డికొన్నట్లు స్కూటిమీద ఉన్నయువకుల్లొ ఒకరి తలకుతీవ్రగాయమై మృతిచెంది ఉన్నాడు, మరొకయువకుడు గాయపడి పడి ఉన్నాడు ప్రయనికులు ఆగి గాయపడిన యువకుడిని అంబులెన్స్ ద్వారా ములుగు ఆసుపత్రికి తరలించె ప్రయత్నంలో ఉన్నారు సమాచారం తెల్సుకున్న తాడ్వాయి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సేవలందించారు ఈసంఘటనకు కారనాలను తెల్సుకుని ఇసుకలారీని అదుపులోకి తీసుకున్నారు ఇద్దరు యువకులు ఎ పి లోని బాపట్లకు చెందిన వారని మేడారం వెల్లెందుకు వస్తున్నక్రమంలొ కొండపర్తి సమీపంలోకి రాగానె మృత్యువు ఇసుకలారీ రూపంలొ వచ్చిస్కూటిని డికొని ప్రాణాలుతీసిందని ప్రయణికులు అంటున్నారు, ఇసుకలారీల నియంత్రణ ఏది? ప్రతీరోజు తాడ్వాయినుంచి పస్రా మద్యలొ,,చిన్నబోయినపెల్లితాడ్వాయి మద్యలొ గాని చిన్నవాహనాలను డికొనిప్రాణాలు తీస్తున్నాయని ప్రయనికుల ప్రాణాలు గాలిలొకలుస్తున్నాయని ఆరోపనలు వస్తున్నాయి,




# వివాహ వేడుకలో నూతన దంపతులకు ఆశీర్వాదం అందించిన గుడి వంశీధర్ రెడ్డి

**జనగామ మార్చి 5(డిడి 9వార్త )**

జనగామ జిల్లా కేంద్రంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి . కుందారం గ్రామానికి చెందిన బైరు రాజు వివాహనికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ కొల్లూరి శివకుమార్ మరియు జిల్లా మరియు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు...